# అడల్ట్స్ ఓన్లీ కం !

''మిసెస్ పావనీ! ఒకసారిటు రండి'' పిలుస్తూ హుందాగా తన కాబిన్‌లోకి వెళ్ళా రంగ నాథ్.

స్టాఫ్‌లో ఒక్కొక్కరు ఒకోవిధంగా పావని పు చూశారు. అసలే అతడి పిలుపుతో అసహనంగా వున్న పావని కనుబొమల మరింత ముడుచుకున్నాయ్.

అయిష్టంగా లేచి కదలక తప్పలేదామెకి.

''కూర్చోండి'' అన్నాడతను ఆమెని చూప తో తడిమేస్తూ.

''థాంక్స్'' అంటూ భుజాల చుట్టూ కొం కప్పుకొంటూ కూర్చుందామె. అయినా అతని చూపులు తన శరీరంలోకి ద సుకుపోతున్న ఫీలింగ్.

''ఈ పింక్ శారీలో మీరు అరవిరిసిన గుల లా ఉన్నారు. మీ ఒంటి రంగులో కలిసిపోయింది చీర'' అన్నాడతను మెని కళ్ళతోనే జుర్రేస్తూ.

'ఛ-వీడు చేసే అంగాంగ వర్ణన ఇక వినాలి కాబోలు- భగవాన్ నాకు మరికాస్త సహనాన్ని పసాదించు' అనుకొందామె పళ్ళు బిగువున.

''మీరు జాకెట్స్ ఎక్కడ కుట్టిస్తారోగానీ చ చక్కగా పొందిగ్గా- ఐ మీన్ మీ వంటికి అదే.. చాలా బాగా కుదిరి ఉంటాయ్. అరే ఏమిటి ఇంతలా పొగుడుతున్నా కనీసం థాంక్స్ చెప్ప రేంటి?'' విలాసంగా నవ్వుతూ అన్నాడు.

''చెప్పండి- ఏ పనో, దేనికి పిలిచారో'' అం కాస్త గట్టిగానే.

''ఓ... పనుంటేనే పిలవాలంటారు'' అన్నా తను కొంటెగా 'పని' అన్న పదాన్ని ఒత్తిపలుకుతూ


'భగవంతుడా- ఎలాంటి మనుషుల్ని సృష్టిస న్నా వయ్యా' అనుకొంది.

''లెటర్ డిక్టేట్ చేస్తారా'' అంది పెన్సిల్ వం చూస్తూ తలెత్తకుండా.

''అవును పావనీ, కనీసం కళ్ళెత్తరు, తలెత్త ? ఏం నన్ను చూసి నిగ్రహించుకోలేనన్న భయ ?'' అడిగాడతను.

'ఖర్మ- దేవుడు వీడికింత అందాన్నిచ్చి అం వక్రబుద్ధినెందుకు పెట్టాడో' అనుకొంది పళ్ళు గు వున.

''నా పొందు కోరుకోని ఆడవాళ్ళే లేరింత కు. అలాంటిది నేనింతగా ప్రపోజ్ చేస్తున్నా, మీరెం కింత బెట్టు చేస్తున్నారు'' సూటిగా అడిగాడు.



## మ కలయిక

-వాలి హిరణ్మయీదేవి

ఒళ్ళంతా చెమట్లు పట్టినా తమాయించుకొంది పావని.

''ప్రతి మనిషికి కొన్ని ఇష్టాయిష్టాలుంటాయ్. నాకిలాంటివి ఇష్టం వుండవు'' కటువుగా చెప్పింది పావని.

''మీరు మీ ఇష్టాల్ని చంపుకొని బతకడం దే ? మీ యవ్వనాన్నిలా వ్యర్థం చేసుకొంటున్నారెందుకు? మీకులాగే మీ ఆయన మడికట్టుకొని కూర్చుంటాడనుకొంటున్నారా?'' అన్నాడు తేలిగ్గా.

''ఆయనలాంటివారు కాదు'' టక్కున అంది పావని.

''అబ్బో- వదిలేసిన మొగుడ్ని అన్నా- ఎంత కోపం? మీకో విషయం తెలుసా- కోపంలో మీరెంత బావుంటారో, సన్నని మీ గులాబీ పెదవులదురుతూ ఉంటాయ్- ఎంత ముద్దొస్తారో తెలుసా'' అంటూ దగ్గరికి వచ్చి భుజాల చుట్టూ చేతులు వేయబోయాడు.

ఒక్క విసురున అతడ్ని విదిలించి ''బీ- ఇన్ యువర్ లిమిట్స్'' అంటూ లేచి చకచకా బైటకొచ్చేసింది.

ఎర్రబడ్డ ఆమె మొహాన్ని ఎప్పటిలాగే కొందరు వినోదంగా చూస్తే, శాంతి, రాణి లాంటి వాళ్ళు జాలిగా చూశారు.

గబగబా టాయ్‌లెట్‌లోకి వెళ్ళి అక్కడే ఒక్కసారి బావురుమని ఏడ్చేసింది పావని. గుండెలు తేలికపడ్డాక, చన్నీళ్ళు మొహాన జల్లుకొని శుభ్రంగా కడుక్కొంది. మొహాన ఉన్న 'టిక్లీ'ని సరి చేసుకొని తన సీట్లోకి వచ్చింది. ఈ పనులన్నీ చేస్తున్నప్పుడు ఆమె పెదవులు ఒకట్నుండి వంద వరకూ లెక్కిస్తున్నాయ్. ఆ తర్వాత తన సీట్లోకి వచ్చి కూర్చొని తన పనిలో లీనమయిపోయింది.

★★★

పావని ఆఫీస్‌కెళ్ళేసరికి వాతావరణంలో ఏదో గార్పు కన్పించింది.
శాంతి నవ్వుతూ ఎదురొచ్చి ''మనకో గుడ్‌న్యూస్- మన రావణాసురుడికి ఇక్కడి నుండి ట్రాన్స్‌ఫరయిందట'' అంది.
ఎక్కడ్లేని ఆనందం కల్గింది పావనికి.
''మరి వచ్చేవాడెలాంటి వాడొస్తాడో'' అంది ...లిగా.
జాలిగా చూసింది శాంతి ''వీడి మూలంగా ...సు మగజాతంటేనే నమ్మకం పోయింది కదూ'' అంది.
''నిజమే'' అంది పావని. కానీ మనసు-'నీ ... లాంటి వాళ్ళు మాత్రం లేరా' అని నిలదీస్తూంటే మౌనాన్ని ఆశ్రయిస్తో...
ఆదివారం కావడంతో అన్నలూ-వదినలూ ... లతో బైటకు వెళ్ళారు. ఇంటి పనంతా చకచకా ముగించుకొని ఏదో సినిమా ...గజైన్ ఉంటే తిరగేయసాగింది పావని.
ప్రఖ్యాత నటీమణితో జరిపిన ఇంటర్వ్యూ గ..., అందులోనూ ఆమె తన అభిమాన నటి గనుక ఆసక్తిగా చదవసాగింది.
''మీరు పెళ్ళయ్యాక మీ భర్తమాటే వింటున్నా... మీకంటూ వ్యక్తిత్వం లేదా?'' అన్న ప్రశ్నకుగానూ, ఆమె ''వ్యక్తిత్వ... అంటే భర్త మాట వినకపోవడం కాదు కదా. నేను మొదట్నుండీ ఏ డైరెక్ట...గా చెబితే అలా చేస్తూ వచ్చాను. ఏ కారణాల వల్లనైతేనేం, పలు రకాల ...క్తులు చెప్పినవన్నీ వింటూ వచ్చాను. అలాంటిది నన్ను కట్టుకొన్న భర్త మాటల్ని నేను వినడంలో తప్పేముంది'' అంటూ జవాబిచ్చింది.
అంత కోటీశ్వరురాలు, జగదేకసుందరీ, ఎందరికో ఆరాధ్యదేవతయిన ఆమె భర్తనంతగా మన్నిస్తే, తనేం చేసింది. ఏదో ఉన్న కొద్దిపాటి అందాన్ని చూసుకొని మిడిసిపడింది. కాపురాన్ని చేజేతులా కూలదోసుకొంది.
ఇక్కడ అన్నా వదినల కింద అణిగిమణిగి ఉంటోంది. ఆఫీస్‌లో స్టాఫ్ మాటల్ని, వెటకారాల్ని అధికారాలని భరిస్తోంది. హాయిగా తన చిన్న ప్రపంచంలో తనో రాణీలా ఉండేది. మూర్ఖత్వంతో ఇందరికి లొంగి బతుకుతోంది అని అనుకోగానే ఆమె మనసు గతంలోకి తొంగి చూసింది.


★★★

కట్నం కోరినంతగా రాలేదని అత్త, కుందనపు బొమ్మలాంటి అందాన్ని చూసి సహించలేక ఆడబడుచు, తనతో గిల్లికజ్జాలు పెట్టుకొంటుంటే భరించలేక, భర్త రామం రాగానే చెప్పేది పావని.
''కాస్త సర్దుకుపో పావనీ'' అంటూ అతడు నచ్చజెప్పడం వయసు వేడిలో ఉన్న పావనికి తలకెక్కేది కాదు.
సామాన్యమైన రూపంలో ఉన్న భర్తంటే అదో తేలికభావం పావనికి.
తనలాంటి అందగత్తెని ఏ ఆరడుగుల అందగాడో-ఏ కార్లోనో వచ్చి మెచ్చి పెళ్ళి చేసుకొంటాడని కలలుగన్న సామాన్యమైన ఆడపిల్ల కాబట్టి, తన అందానికి రామారావ్ తగినవాడు కాదన్న భావం, నరనరాల్లో నిండి, అతడ్ని మనస్ఫూర్తిగా ఇష్టపడలేదు.
కానీ రామానికి పావని అంటే వల్లమాలిన ప్రేమ. ఆమె పనిచేస్తే ఎక్కడ కందిపోతుందోనని అల్లల్లాడిపోయేవాడు. ఆఫీస్‌కి వెళ్ళేంతవరకూ తల్లీ, అక్క ఏమంటున్నా విన్పించుకోకుండా పనుల్లో సహాయం చేసేవాడు. ఆమె కోరిందల్లా ఉన్నంతలో కొండొకచో శ్రమకు మించిందయినా అమర్చేవాడు. అత్తని ఆడబడుచుని ఏడ్పించడానికి అవన్నీ వాళ్ళ ముందు ప్రదర్శించేది పావని.
''ఎందుకవన్నీ చూపిస్తావ్-మీ పుట్టింటివాళ్ళు కొన్నారని చెబితే పోయేదానికి'' అంటూ నచ్చజెప్పబోతే.
''ఏం-ఎందుకంత అబద్ధపు బతుకు బతకాలి? మొగుడు చచ్చి మొండి బతుకు బతికే వాళ్ళిద్దరికీ నన్ను చూస్తే కుళ్ళు'' అనేది.
''కొంచెం పరిస్థితులనర్థం చేసుకో పావనీ'' అంటూ ఎంత సామరస్యానికి ప్రయత్నించినా-ఎప్పుడూ అతడు ఇంటికి వచ్చేసరికి వీళ్ళ గొడవలే ఎదురొచ్చేవి. అలాగే అతడో రోజు బాగా అలిసి వచ్చేసరికి-
''ఏంటో నాయనా-ఎవరో విజయ్ అట వచ్చాడు. ఒకటే వికవికలు పకపకలూ- ఆడది అలాగేనా ప్రవర్తించేది'' అంటూ పురాణం విప్పింది ఎదురొచ్చిన తల్లి.
''అబ్బా ఎవరో ఫ్రెండయి ఉంటాడు దానికింత రాద్ధాంతం దేనికి'' అన్నాడు రామం.
''ఛ-మగాడిలా మాట్లాడరా- పెళ్ళాన్ని అదుపులో పెట్టుకో'' అంటూ అక్క హితబోధ.
ఉస్సూరంటూ బెడ్‌రూమ్‌లోకి వెళ్ళేసరికి ''నాకీ ఇంట్లో భార్యగా ఏ అధికారం లేదా? నా ఫ్రెండ్

## సెక్స్ గురిం... కొన్ని నిజాలు

– సెక్స్ ఎడ్యుకేషన్ వల్ల పిల్లలు చెడిపోతార...ంలో నిజం లేదని డాక్టర్ జూడిత్ మేకే అనే రచయిత స్పష్టం చేస్తున్నారు. 'ది పెంగ్విన్ అ...్ ఆఫ్ హ్యూమన్ సెక్సువల్ బిహేవియర్' అన్న పుస్తకంలో ఆసియాలో నెలకొనివున్న సెక్సు... ప్రభావాన్ని ఆయన వివరించారు. ఇక్కడ చట్టాలు, నియయనిబంధనలు సెక్సు ఎడ్యుకేషన్‌కి ...రోధంగా నిలుస్తున్నట్లు ఆయన చెప్పారు.

– పెళ్లికి ముందు సెక్స్ మంచిదా? కాదా? ...ని ప్రశ్నించినపుడు మగవాళ్ల వరకూ అవసరమని 79 శాతం మంది మగవాళ్ళు పేర్కొంటే, 5... శాతం మంది స్త్రీలకీ అవసరమంటూ మద్దతు పలికారు. బాగా సన్నిహితంగా మెలిగినంత మ...త్రాన పెళ్లి చేసుకోవాల్సిన అవసరం లేదంటూ ఇండియాలో 60 శాతం మంది విద్యార్థినులు పే...ర్కొనటం మారుతున్న ధోరణులకు అద్దంపడుతోంది.



– పెళ్లయినా, కా...యినా వయసు పెరుగుతున్న కొద్దీ సెక్స్ పట్ల ...మక్కువ ...తోంది. పశ్చిమదేశాలతో పోలిస్తే ఆసియాలో 40 ఏళ్ళ్ళ... తర్వాత నుంచి సెక్స్‌లో తక్కువగా పాల్గొంటు...న్నా... ఇండియాలో ఈ వయసు 50గా చెబుతున్నారు.

–ప్ర...ంచంలో సగానికంటే ఎక్కువ వేసక్టమీ ఆపరేషన్లు చైన...లో చోటుచేసుకుంటున్నాయి.

– ...వివాహం జయప్రదం కావాలంటే దంపతుల మధ్య మంచి సెక్స్ ఉండాలి. అయితే సెక్స్ వల్లే కాపురాలు నిలబడతాయంటే పరిశోధకులు ఒప్పుకోవటంలేదు. 'పెళ్లిళ్ల సక్సెస్ కావడమెలా?' అన్న అంశంపై పరిశోధించినపుడు మొదటి ఐదు అంశాల్లో 'సెక్స్' లేదు.

– 3నుంచి 4శాతం మంది మగవాళ్ళు, 1.5నుంచి 2శాతం ఆడవాళ్ళు హోమో సెక్సువల్స్‌గా జీవితాన్ని గడుపుతున్నారు. కొన్ని దేశాల్లో చట్టరీత్యా దీనిని నేరంగా పరిగణిస్తున్నారు.

డాక్టర్ జూడిత్ మేకే సెక్స్ గురించిన ఎన్నో సంగతులను వివరించారు.


– వల్లవి

వస్తే మాట్లాడే స్వాతంత్ర్యం ఉందా-లేదా?'' అంటూ భార్య.

తల తిరిగిపోయింది రామానికి.

''మా వాళ్ళ పద్ధతులు వేరు-మేం పెరిగిన వాతావరణం వేరు. అందుకని వాళ్ళలా మెప్పేరేమో, అలా చేస్తే పోయే దానికెందుకింత రాద్ధాంతం'' అన్నాడు కోపంగా రామం.

''ఓహో మీరూ అలాంటి సంకుచిత భావాలున్న మనిషేనన్నమాట. ఇలాంటి ఇరుకు మనసులు, భావాలున్న వారితో మేము కలసి ఉండలేను. మీకు నేను కావాలో, వాళ్ళు కావాలో తేల్చు కోండి'' అంది పావని లేచి తన సూట్ కేస్ సర్దుకొంటూ.




''కాస్త అర్థం చేసుకో పావనీ! వాళ్ళ గురించి నన్ను వదిలివెళ్ళిపోతానం టావేం? నిన్నొదిలి నేనుండగలనా చెప్పు. నువ్ పక్కన లేకుంటే నిద్రయినా పట్టదు నాకు'' అంటూ రామారావ్ ఎంత బతిమాలుతున్నా పావని లెక్క చేయలేదు. ఒంట్లో పరుగులెత్తే వేడి రక్తం ఆమెలోని విచక్షణని చంపేసింది.

రామారావ్, అతని తల్లి-అక్కా ఏమంటున్నా వారిస్తున్నా విన్పించుకో కుండా, పుట్టింటికి వచ్చేసింది.

''ఉద్యోగం వెలగబెట్టేదాన్ని కట్టుకొంటే ఇంతే గతి. వద్దని చెబితే విన్నావా? అఘోరించు'' అంది అతని తల్లి.

పావని తండ్రి వచ్చి నచ్చజెప్పబోతే పౌరుషంగా అనరాని మాటలని పంపే సింది ఆమె ఆడబడుచు.

మొత్తానికి పావని అత్తా ఆడబిడ్డల వల్ల రామారావ్ చేసే సంధి ప్రయత్నాలు బెడిసికొట్టాయ్. రామారావ్ పావని ఇంటికి వచ్చి మాట్లాడబోయినా పావని అందుకు అవకాశమీయలేదు.

''తల్లిని అక్కని వదిలి వేరే కాపురం పెడితేనే కూతుర్ని పంపుతానని'' పావని తల్లిదండ్రులు షరతులు విధించారు. అక్కడే అహం దెబ్బతింది రామారావ్‌కి.

చిన్నప్పుడే తండ్రిపోతే తల్లి తననెన్ని కష్టాలు పడి చదివించిందో అతను మరి చిపోలేదు. అక్క ఉద్యోగం చేసి తననింత వాడిని చేసిందన్న కృతజ్ఞత కూడా ఆ షరతుని అంగీకరించేలా చేయలేకపోయింది. పావని తల్లి బతికున్నంత కాలం పావనికి బాగానే గడిచిపోయింది. ఆమె చనిపోగానే వదినెలకి పెత్తనం లభించింది. వాళ్ళకి పావని డబ్బులు సంపాదించే యంత్రంగా-పనులు చేసి పెట్టే మనిషిగా మాత్రమే కన్పించసాగింది. ఆమెతో అన్ని అవసరాలు తీర్చు కుంటూ కూడా ఆమెకేదో ఉపకారం చేస్తున్నట్లుగా ఆమె తన కుటుంబానికి తెచ్చిన మచ్చని భారంగా మోస్తున్నట్లుగా మాట్లాడడంతో, పావనికి నిజంగానే వాళ్ళు తనని ఆదుకొన్నారన్న భావం, వాళ్ళు లేకుంటే తనేమయిపోయేదోనన్న ఫీలింగ్ కలిగేది.

అటు ఆఫీస్ పని, ఇటు ఇంటికి రాగానే పని- అలసి సొలసిపోయిన శరీరానికి నిద్ర తప్ప మరే సుఖమూ లేకుండా తయారయింది. ఎప్పుడైనా అన్నా వది నలు ఆమె కళ్ళముందే సరసాలాడుకుంటే, తన కళ్ళముందే బెడ్ రూంలో దూరి తలుపులేసుకొంటే మాత్రం రామారావ్ గుర్తొచ్చేవాడు. ఇరుగు పొరుగు వారి వెక్కిరింపులు, కొందరు మగవారి వేధింపులు తట్టుకోలేక 'మూర్ఖంగా తెగేవరకూ లాగాను. ఫలితం అనుభవించక తప్పదు' అను కొంటూ మోడులా బతకడం అలవాటు చేసుకొంది పావని.

అక్కడికీ భర్త దగ్గరకు వెళ్ళి క్షమించమని అడిగి తిరిగి కలిసి బతకాలని అను కొని వెళ్ళినా రామారావ్ అడ్రస్ దొరకలేదు. అతడు ఏ ఊరికి వెళ్ళాడో తెలీ లేదు. దాంతో అతనికి తనంటే అసహ్యం కలిగే-కలిసే ప్రయత్నం చేయకుండా అడ్రస్ తెలీనీకుండా జాగ్రత్త పడుతున్నా డనుకుని కన్నీరు మున్నీరయింది.

గలగలపారే సెలయేరులాంటి ఆమె-భయంకర సుడుల్ని దాచుకొన్న గంభీరపు నిండుగోదావరిలా మారిపో యింది.

తలుపులు దబదబమన్న చప్పుడుతో మళ్ళీ ఈ లోకంలోకి వచ్చింది పావని.

★★★

''వీరే మన కొత్త ఆఫీసర్ విజయ్ గారు'' అంటూ హెడ్ క్లర్క్ పరిచయం చేసిన వ్యక్తిని చూస్తూనే తెల్లబోయింది పావని.


ఏమాత్రం పరిచయం లేనట్లు, కొత్తగా అప్పుడే చూస్తున్నట్లుగా విజయ్ ''నమస్తే'' అనడంతో, తనూ అప్రయత్నంగా ''నమస్తే'' అంది పావని.

తనని గుర్తుపట్టనట్లుగా అతనుంటే, ఇక మాటలు కలపడం అనవసరం అను కొంటూ మౌనాన్ని ఆశ్రయించింది పావని.

రోజులు చకచకా దొర్లిపోతున్నాయ్.

ఆరోజు కాలెండర్‌ని చూస్తూనే నిలబడిపోయింది పావని. తమ పెళ్ళిరోజు అది. తన మొదటి పెళ్ళిరోజుకి రామారావ్ చేసిన హంగామా గుర్తుకొచ్చింది.

''పావనీ! అందరూ తొలిరేయిని మధురమైన రేయి అంటారు. కానీ



నువ్వేమో ఆరోజు అలిసిపోయి పడుకొంటే, ాభంగం చేయలేక అలాగే చూస్తూ కూర్చున్నాను. అందుకే కనీసం మన ుదటి పెళ్ళిరోజుని మరువ లేని రోజుగా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకొందా ' అన్నాడతను.

''ఇంటినిండా మనుషులుంటే అది ఎలా సాం మవుతుంది?'' అంది నిరాసక్తంగా పావని.

''అందుకే బెంగుళూర్‌కి టికెట్స్ తెచ్చాను. ్నుండి ఊటీకి వెడదాం. ప్రకృతి అందాలమధ్య నాల్రోజులు సరదాగా పి వద్దాం'' అన్నాడు రామారావ్.

''నిజంగానా- థాంక్యూ రామం- థాంక్యూ'' ంది సంతోషంగా. ఆమె కళ్ళలోని ఆనందం అతనికెంతో తృప్తినిచ్చింది.

''అవునూ నా పేరు వీర వెంకట జయసూర్య రసింహ..వి..''

''అబ్బబ్బా- ఆపెయ్యండి. మీ పేరులో ఎం దేవుళ్ళున్నా ఆ ఒక్క రాముడి పేరే నాకు ఇష్టంగా ఉంటుంది.''

''అంతేనా- లేక రాముడిలా ఉండంటూ హె ంచడానికా? నీకా అనుమానం అక్కర్లేదు. నీ ఒంటి సువాసన మాత్రమే ాకు కోరికల్ని రేకెత్తిస్తుంది. నిజం పావనీ! నిన్ను తప్ప మరొకర్ని కన్నెత్తి కూ చూడాలన్పించదు'' అన్నాడు సీరియస్‌గా.

అతని మాటల్లోని సిన్సియారిటీని గమనించక ండా ''అక్కడికి మీ మొహం చూసి పైపైన పడటానికి ఎవరొస్తారు?'' అనేసిం ది.

అతడి మొహం చూడగానే తన పొరపాటు తెల సర్దుకొంటూ ''సారీ! అలా కాదు. నా ఉద్దేశ్యం పెళ్ళయిన మీతో ఎఫైర్ పెట్ట ొనేదెవరాని'' అంది.

''ఎఫైర్స్ పెట్టుకొనే వాళ్ళంతా అందగత్తెలు, అ వగాళ్ళు కాదు- మానసికంగా కురూపులయిన వాళ్ళే అలాంటి పనులు స్తారు'' అన్నాడు రామారావ్.

''సారీ! రామం గబుక్కున ఏదో అనేశాను. ఓ ఇంతకీ మన ప్రయాణం ఎప్పుడు'' అంటూ టాపిక్ మార్చేసింది.

ఆ ట్రిప్ గుర్తొచ్చి పావని కళ్ళు సజలాలయ్యాం

'పాపం ఏనాడూ మొగుడ్నని మగాడినని అధిక ం చూపించలేదు. ఏం వండి పెట్టినా ఎలా వండినా, వంకలు పెట్టలేదు. ంతసేపూ తనకు సన్నిహితంగా కూర్చొని కబుర్లు చెప్పమంటేనే తానెందుక విరాకు పడిపోయేది. అందుబాటులో లేని ఈరోజున వాటి విలువ తెలి స్తోంది. ప్చ్ గతజలసేతు బంధనం' అనుకొంటూ కళ్ళు తుడుచుకొంది పా ని. ఆ రోజంతా రామం తలపులతో పనిమీద ఏకాగ్రత చూపించలేకపోయి ది.

సాయంత్రం అయిదవుతుండగా గుర్తొచ్చింది. వణమాసపు నోముంది తప్పక రమ్మంటూ శాంతి పిలిచిన పిలుపు. వెంట ఆటో ఎక్కి శాంతి ఇంటికి వెళ్ళింది.

పేరంటం కాగానే బయల్దేరింది. సిటీ అవుట్ స్కర్ట్స్‌లో కట్టిన ఇల్లు- బస్టాపు చాలా దూరం. తీరా అక్కడికి వచ్చేసరికి పెద్దగా వర్షం మొదలైంది. తననెవరో వెంటాడుతూ వస్తున్నారన్నది క్రీగంట గమనించింది. బస్టాపులో ఎవరూ లేకపోవటంతో తిరిగి శాంతి ఇంటికే వెడదామా అనుకొందిగానీ దార్లో వాళ్ళేమైనా చేస్తే అన్న ఆలోచనతో ఎదురుగా కన్పించే ఇంటి తలుపు తట్టింది.

''ఎవరు'' అంటూ తలుపు తీశాడు విజయ్. ఆశ్చర్యపోయింది పావని.

''రండి- బాగా తడిసిపోయారు. అలా లోపలికి వెళ్ళి తలతుడుచుకోండి'' అన్నాడతను. ఆ మాటలకు మంత్రముగ్ధలా లోపలికి దారితీసింది.

తడిసిన చీరలోంచి బహిర్గతమయ్యే తన అందాల వంక విజయ్ చూసిన చూపుల్లోని కోరికా, ఆహ్వానం, ఆ చల్లటి వాతావరణం, పావనిలోనూ సెగలు రగిలించాయ్.

అతడందించిన చీరా జాకెట్ పెటీకోట్ అందుకొంది. తలుపులు దగ్గరగా వేసి బట్టలు మార్చుకోసాగింది. ఇంతలో తలుపుల్ని తెరుచుకొని వచ్చేశాడు విజయ్. అర్ధనగ్నంగా కన్పిస్తోన్న పావనిని చూసి ఆగలేక రెండు చేతులతో చుట్టేశాడు. పావని పెనుగులాడుతున్న కొద్దీ అతన్లోని కోరిక మరింత రెచ్చిపోయింది. ఆమెని అలవోకగా బెడ్ మీదకు చేర్చి, తను ఆమె మీద పడ్డాడు. అదురుతున్న ఆమె పెదవుల్ని జుర్రుకొంటుంటే తెలీని ఆనందం కల్గింది.

క్రమంగా పావనిలో అతడ్ని ప్రతిఘటించే శక్తి తగ్గిపోయి చిత్రంగా కోరిక రాజుకోసాగింది. అతడికనుగుణంగా స్పందించేసరికి విజయ్ పరవశుడే అయ్యాడు. ఎన్నాళ్ళుగానో ఆ సుఖానికి దూరంగా ఉన్న పావనికి శరీరమంతా ఆవిర్లు కమ్మేశాయి. ఇద్దరూ తుదివిజయం ఎవరిదన్నట్లు పోటీపడి- ఇద్దరూ విజేతలే అయ్యారు. తృప్తినిండిన కళ్ళతో ఆమె వంక చూస్తూ 'థాంక్స్' అన్నాడు. ఇక ఆమె నిలువలేక అతడి గుండెల్లో తలదాచుకొని బావురుమంది.

''నా గురించి చీప్‌గా అనుకొంటున్నారా! నిజం నేనీమధ్య కాలంలో ఏనాడూ ఇలా మైమరచిపోలేదు'' అంది వెక్కుతూ.

''మరి నేను మాత్రం ఇంత నిగ్రహంగా ఉన్నవాణ్ణి నీ మేని సువాసనకి మైమరచిపోయాను. నా సొత్తు అనుకొన్న దానిమీద ఉన్న మమకారం ఎన్నడూ చావదుగా మరి'' అన్నాడు విజయరామారావ్.

''నన్ను క్షమించండి. మిమ్మల్ని క్షమాపణ అడుగుదామని ఎంతకాలంగా చూస్తున్నానో'' అంది మనస్ఫూర్తిగా పావని. ఆ మాటల్లోని సిన్సియారిటీ గమనించిన రామారావ్ ''ఇక మీదట మాత్రం నన్ను వదిలి వెళ్ళకు పావని. అమూల్యమైన నాలుగేళ్ళ కాలం వృథా అయిపోయింది'' అన్నాడామె తలనిమురుతూ.

''ఈ మలి కలయిక సాక్షిగా ఇక ఈ పావని ఎప్పుడూ ఈ విజయరాముడి వెంటే'' అంది పావని.

★

